మాజీ ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ నివాళి

నర్సమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

తుంగతుర్తి, మార్చి 7: మండలంలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ మట్టిపెల్లి శ్రీశైలం అమ్మమ్మ జటంగి నర్సమ్మ ఇటీవల మరణించగా, శుక్రవారం మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ వారి నివాసానికి వెళ్లి నర్సమ్మ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, రైతుబంధు జిల్లా మాజీ కో ఆర్డినేటర్ ఎస్‌కే.రంజాన్, బీఆ ర్‌ఎస్ నాయకులు గుండగాని రాములుగౌడ్, తునికి సాయిలు, గుండగాని దుర్గయ్య, గాజుల యాదగిరి, ఆంగోతు నరేశ్, లకావత్ మాన్సింగ్, యాకునాయక్, గోపగాని శ్రీని వాస్, బొంకూరి మల్లేశ్, కొండగడుపుల వెంకటేశ్, సింహాద్రి, కరుణాకర్, ఉప్పుల నాగమల్లు, గోపగాని వెంకన్న పాల్గొన్నారు.

బీఏఐ జాతీయ ఉపాధ్యక్షుడిగా డీవీఎన్ రెడ్డి

డీవీఎన్ రెడ్డి

నల్లగొండ, మార్చి 7 : బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జాతీయ ఉపాధ్యక్షు నిగా నల్లగొండ జిల్లా పెద్దవూర మండలం వెల్మగూడెం గ్రామా నికి చెందిన డీవీఎన్ రెడ్డి ఏకగ్రీ వంగా ఎన్నికయ్యారు. శుక్ర వారం జరిగిన బిల్డర్స్ అసోసి యేషన్ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల అధికారి రాజు జాన్ తెలి యజేశారు. ఈ సందర్భంగా డీవీఎన్ రెడ్డి మాట్లాడుతూ తాను జాతీ య ఉపాధ్యక్షు నిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావ డంలో సహకరించిన అసోసి యేషన్ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. దేశంలో కాంట్రా క్టర్స్ ఎదురుకొంటున్న సమ స్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తానని చెప్పారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం : సీఐ

సమావేశంలో మాట్లాడుతున్న సీఐ రామకృష్ణారెడ్డి

నడిగూడెం, మార్చి 7: సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమ త్తంగా ఉండాలని సీఐ రామకృష్ణారెడ్డి అన్నారు. సైబర్ నేరాల పట్ల తీసు కోవాల్సిన జాగ్రత్తలపై శుక్రవారం మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో నిర్వహిం చిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏటీఎం కార్డు, బ్యాంక్ ఖాతా వివరాలను ఇతరులను తెలపవద్దని సూచించారు. సైబర్ మోసాలపై 1930 నంబ ర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. సమావేశంలో ఎస్ఐ అజయ్‌కుమార్, ప్రిన్సిపాల్ వెంకటేశ్వ రరావు, మూర్తి, ఏఎస్ఐ జగన్నాథం, సిబ్బంది పాల్గొన్నారు.

సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా వేణారెడ్డి

సూర్యాపేట టౌన్, మార్చి 7: సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా జిల్లా కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయ కుడు కొప్పుల వేణారెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. వైస్ చైర్మన్‌గా గట్టు శ్రీనివాస్, డైరెక్ట ర్లుగా ధరావత్ వీరన్ననాయక్, దాసరి తిరు మల్‌రావు, నకిరేకంటి బాలకృష్ణ, పచ్చిపాల వెంకన్న, గోపగాని పెద వెంకన్న, ఎం.దామో దర్‌రెడ్డి, ఆర్తి కేశవులు, గోగుల పద్మ, చిన్నోజు నర్సింహాచారి, షేక్ అబ్దుల్ కరీం, ఉప్పల సత్యనారాయణ, మాడ్గుల నవీన్‌కుమార్‌ను నియమించగా, పీఏసీఎస్ అనంతారం చైర్మన్, జిల్లా మార్కెటింగ్ అధికారి, ఏడీఏ, మున్సిపల్ ప్రత్యేక అధికారులు డైరెక్టర్లుగా వ్యవహరించనున్నారు.

కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

ఆత్మకూర్.ఎస్, మార్చి 7: మండలంలోని బొప్పారం గ్రామ పంచాయతీ కార్యదర్శి రమణ సక్రమంగా విధులకు హాజరుకా కుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని, కార్యదర్శిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు, కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ జిల్లా బాధ్యుడు గోపగాని రవి గురువారం ఎంపీడీఓ హసీంకు వినతిపత్రం అందజేశారు. నల్లా కనెక్షన్ల కోసం ప్రజలు నెలల తరబడి తిరుగుతున్నా కార్యదర్శి స్పందించడం లేదని, ప్రజాపాలన దరఖాస్తుల సమయంలో ఇందిరమ్మ ఇండ్ల డాటాను అప్‌లోడ్ చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు.

గర్భిణులకు అవగాహన

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ నగేశ్

అర్వపల్లి, మార్చి 7: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్ర వారం గర్భిణులకు అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ భూక్యా నగేశ్‌నాయక్ మాట్లాడుతూ.. గర్భి ణులు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వ్యాయామం చేయా లని, పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. సహజ కాన్పు ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి మాలోతు బిచ్చునాయక్, సూపర్‌వైజర్ లలిత, నర్సింగ్ ఆఫీసర్ బోడ సునీత, చొక్కయ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

'కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి'

నూతనకల్, మార్చి 7: కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి తొట్ల ప్రభాకర్‌గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రం నూతనకల్‌లో నిర్వహించిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొ న్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ సభల్లో కౌలు రైతులను గుర్తించి భూమి ఉన్న రైతులతో పాటుగా ప్రభుత్వ సంక్షేమ పథకా లను వర్తింపజేయాలని అన్నారు. ఎస్సారెస్పీ కాల్వల ద్వారా నామమాత్రంగా నీటిని విడు దల చేస్తుండడంతో చివరి ఆయకట్టు రైతు లకు నీరందక పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల గోడును పట్టిం చుకోని రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి వచ్చే ఎన్ని కల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు రాంమల్లు, వీరన్న, శ్రీశైలం, నాగమల్లు, వెంకటాచలం, నారాయణ, శ్రీరాములు తది తరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

సర్టిఫికెట్స్ పోయినవి

ATTURI PRAVEEN REDDY, S/o.ATTURI NAGENDAR REDDY, R/o.Vill: NARAYANA PURAM, Mdl: NADIGUDEM, Dist.SURYAPET. నా యొక్క బ్యాగ్ నుండి SSC MEMO, H.T.No.0796401, Degree Memo, HT No.0600940813, MBA Memo, HT No.118L1E0057, మరియు INDIAN PASS PORT No.M7953240 గలవి పోయినవి. దొరికిన వారు సంప్ర:9291666661.

NLG-

పేరు మార్పు

నా పేరు స్టడీ సర్టిఫికెట్లలో లంజపల్లి నిఖిత, S/o. నాగబాబు అని ఉంది. ఆధార్ కార్డులో లింగంపల్లి నిఖిత అని ఉంది. ఇప్పుడు ఆధార్ కార్డులో లంజపల్లి నిఖిత అని మార్చుకుంటున్నాను. మునగాల గ్రామం, మునగాల మండలం, సూర్యాపేట జిల్లా.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777630 | చౌటుప్పల్ : 9182777638

విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలి

- టీజీ ఎస్‌పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ పారుఖ్ అలీ

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న విద్యుత్ అధికారులు

నల్లగొండ సిటీ మార్చి 7: ఎండల తీవ్రత నేప థ్యంలో వినియోగం పెరుగుతున్నందున విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలని టీజీ ఎస్‌పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫారుక్ అలీ తెలిపారు. జిల్లా విద్యుత్ శాఖలోని అన్ని సర్కిళ్ల సూపరింటెండెంట్ ఇంజినీర్లు, చీఫ్ ఇంజినీర్లు, నోడల్ అధికారులతో శుక్రవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో డివిజన్ల వారీగా విద్యుత్ సరఫరా పరిస్థితిని, అభివృద్ధి పనులు, వేసవి కార్యాచ రణపై సమీక్షించారు. ప్రతి సంవత్సరం ఏప్రి ల్‌లో పెరిగే డిమాండ్ ఈ ఏడాది ఫిబ్రవరి లోనే వచ్చిందన్నారు. పంటల సాగుకు ఇబ్బంది రాకుండా విద్యుత్ లోపాలను అధి గమించాలని సూచించారు. ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంపు నిర్వహణ వేగంగా చేయా లన్నారు. లోడ్ పెరిగే అవకాశం ఉన్న ఫీడ ర్లలో లోడ్ బదలాయింపు చేపట్టాలని తెలి పారు. విద్యుత్ బిల్లుల బకాయిలు వసూలు విషయంలో అలసత్యం వద్దన్నారు. విద్యుత్ సమస్యలపై 1912 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్లు వస్తే వెంటనే స్పందించాలన్నారు.

ఆన్‌లైన్ ఇసుకను అనుమతించాలని వినతి

చందంపేట(దేవరకొండ), మార్చి 7 : ఆన్ లైన్‌లో అందించే ఇసుకను అనుమతించా లని తాపీ కార్మిక సంఘం అధ్యక్షుడు సిర మోని రాములు శుక్రవారం అధికారులను కోరారు. ఆన్‌లైన్‌లో అందించే ఇసుకను నిలి పివేయడంతో నిర్మాణ రంగంలో పని చేసే రోజువారి కూలీలకు పనులు దొరకడం లేద న్నారు. ఇప్పటికైన అధికారులు ఇసుకను ఆన్‌లైన్‌లో అవకాశం కల్పించాలని కోరారు. ఆయన వెంట పంగ శ్రీను, కార్యదర్శి జింకల మధు, చిత్రం వాసు, పొట్ట శేఖర్, యాదయ్య, సవారి, కొనమోని శివ, ముత్యాలు తదితరులు ఉన్నారు.

హమాలీ కుటుంబానికి ఆర్థిక సాయం

హాలియా, మార్చి 7 : అనుముల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన నిరుపేద హమాలీ పాలపల్లి లింగయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. గ్రామస్తులు రూ.90 వేలు, సమభావన సంఘం మహిళలు రూ.10 వేలు కలిపి రూ.లక్ష రూపాయలు ఆ కుటుం బానికి గ్రామస్తులు అందించారు. వెలుగు ఏపీఎం కళావతి, సీసీ నరసింహాచారి, గ్రామ స్తులు అలుగుల బ్రహ్మానందరెడ్డి, అంజిరెడ్డి, పాతనబోయిన సురేశ్, ఏసు, కొండల్, నరేశ్, సైదమ్మ, లలిత, మంగమ్మ, సామ్రాజ్యం, సలోని, దేవకమ్మ, శశికళ, జయమ్మ, నాగమణి, గౌతమి ఉన్నారు.

రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేయాలి : సీపీఎం

చిట్యాల, మార్చి 7 : ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రూ.రెండు లక్షల రుణమాఫీని వెంటనే అమలు చేసి ఆదుకో వాలని సీపీఎం మండల మాజీ కార్యదర్శి అరూరి శ్రీను డిమాండ్ చేశారు. మండలం లోని వెలిమినేడు గ్రామంలో శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా సమస్యల సర్వే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నాయకులు నెలి కంటి నర్సింహ, పంది నరేశ్, వివిధ ప్రజా సంఘాల నాయకులు నాతి వెంకట్రా మయ్య, అరూరి దుర్గయ్య, మామిడి రాము లు, చిర్రబోయిన లింగయ్య పాల్గొన్నారు .

డీజే సౌండ్స్ పెడితే జైలుకే..

తిరుమలగిరి(సాగర్), మార్చి 7: వివాహ, ఇతర వేడుకల్లో డీజే సౌండ్స్ పెట్టే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని, డీజేలను సీజ్ చేస్తామని ఎస్ఐ వీరశేఖర్ హెచ్చరించారు. శుక్రవారం ఆయన పోలీస్ స్టేషన్‌లో మాట్లాడుతూ ఇంటర్మీడియట్, పదో తరగతి వార్షిక పరీక్షలు జరుగుతున్నం దున వివాహ ఊరేగింపులు, ఇతర వేడు కల్లో డీజే సౌండ్స్‌తో ప్రజలకు ఇబ్బంది కలి గిస్తే కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

గుజ్జ గ్రామానికి ఆర్టీసీ బస్సు పునరుద్ధరించాలని వినతి

నల్లగొండ సిటీ, మార్చి 7 : గుజ్జ గ్రామానికి నార్కట్‌పల్లి డిపో బస్సును పునరుద్ధరించా లని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో ఆర్టీసీ రీజనల్ మేనేజర్ జానిరెడ్డి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా అపార్టీ నాయకుడు నారి ఐలయ్య మాట్లాడుతూ కరోనాకు ముందు నార్కట్‌పల్లి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఉదయం 6.30 గంట లకు నార్కట్‌పల్లి నుంచి బయల్దేరి బ్రాహ్మణ వెల్లెంల, పలివెల, గుజ్జ, సర్వేల్ గ్రామాల మీదుగా చౌటుప్పల్‌కు వెళ్లి, తిరిగి అదే గ్రామాల మీదుగా నార్కట్‌పల్లికి చేరుకునే దని తెలిపారు. ఆ బస్సు సౌకర్యం లేక రైతులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతు న్నారని చెప్పారు. నాయకులు బండ శ్రీశైలం,దోడ యాదిరెడ్డి, మాజీ సర్పంచ్ నరసింహ, గోపి శంకరయ్య, కుకుడాల మంగమ్మ తదితరులు ఉన్నారు.

జనరిక్ మందులతో ఆర్థిక భారం తగ్గించుకోవాలి: డీఎంహెచ్‌ఓ

చిట్యాల, మార్చి 7 : జనరిక్ మందులు వాడటం ద్వారా ప్రజలు ఆర్థిక భారాన్ని తగ్గిం చుకోవచ్చునని డీఎంహెచ్‌ఓ పుట్ల శ్రీనివాస్ అన్నారు. స్థానిక మున్సిపాలిటీ కార్యాల యంలో శుక్రవారం జన్ ఔషధి దివస్ అవ గాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే రక మైన మందును వేరే కంపెనీలు తయారు చేసి సరఫరా చేసే జనరిక్ మందులు 50 నుంచి 80 శాతం డిస్కౌంట్‌కు లభిస్తాయని వివరిం చారు. కార్యక్రమములో డిప్యూటీ డీఎంహె చ్‌ఓ వేణుగోపాల్ రెడ్డి, రవి, వెంకటేశం, డీటీ సీఓ కళ్యాణ చక్రవర్తి, మండల వైద్యాధికారి సత్య నరేశ్, సీహెచ్‌ఓ నర్సింగ్ రావు, సూప ర్‌వైజర్ వెంకటరమణ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి

- ప్రత్యేక అధికారి కోటేశ్వర్‌రావు

కట్టంగూర్, మార్చి 7 : వేసవిలో మూడు నెలల పాటు ప్రజలకు తాగు, రైతులకు సాగు నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేట్టాలని మండల ప్రత్యేక అధికారి వి. కోటేశ్వర్‌రావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నీటి సమస్యపై వివిధ శాఖల అస్టిస్టెంట్ ఇంజినీర్లు, పంచా యతీ కార్యదర్శులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. చేతి పంపులు, సాగునీటి కాల్వల మరమ్మతులతో పాటు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. ముఖ్యంగా తాగు నీటి సమస్య ఉన్న గ్రామాల్లో వ్యవసాయ బోర్లను అద్దెకు తీసు కోవాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. సమావేశంలో ఎంపీడీఓ పెరు మాళ్ల జ్ఞానప్రకాశ్‌రావు, ఇన్‌చార్జి ఎంపీఓ చింతమల్ల చలపతి, మిషన్ భగీరథ, ఇరిగే షన్, విద్యుత్ శాఖల ఏఈలు అశోక్, నవీన్, రాజశేఖర్‌రెడ్డి, హుస్సేన్, పంచాయతీ కార్య దర్శులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలికి ఉమెన్ ఇన్‌స్పైరింగ్ ఇన్ ఎడ్యుకేషన్ అవార్డు

అవార్డు అందుకుంటున్న మాధవి

చిట్యాల, మార్చి 7 : అంతర్జాతీయ మహిళా దినో త్సవాన్ని పురస్కరించుకొని పాన్ ఇండియా సోషియో కల్చరల్ అసోసియేషన్ అందించే ఉమెన్ ఇన్‌స్పైరింగ్ ఎక్సలెన్సీ ఇన్ ఎడ్యుకేషన్ అవార్డుకు చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గోగికార్ మాధవిని ఎంపిక చేశారు. హైదరాబాద్‌లోని బీఎం బిర్లా సైన్స్ ప్లానిటోరియంలోని భాస్కరా ఆడిటోరి యంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆమె ఈ అవార్డును అందుకున్నారు. విద్యా రంగంలో మాధవి చేసిన కృషికి ఈ అవార్డును అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

'పట్టణ పేదల సంక్షేమానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి'

నల్లగొండ సిటీ, మార్చి 7 : పట్టణంలో ఉన్న పేదల సంక్షేమానికి బడ్జెట్‌లో నిధులు కేటా యించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎంబీ సలీం, పట్టణ పేద ప్రజల సంఘం కన్వీనర్ దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆర్డీఓకు వినతి పత్రం అందజేశారు. భూమిలేని వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింప జేయాలని, పట్టణ ప్రాంతాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు చేయాలని కోరారు. పట్టణంలో శివారు ప్రాంతాల్లో నేటికీ వ్యవ సాయంపై ఆధారపడి బతుకుతున్నారని తెలి పారు. రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో తీర్మానం చేసి బడ్జెట్ నిధులు కేటాయించా లని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో లావణ్య, లింగమ్మ, ఎల్లమ్మ, మధుసూదన్, సుకన్య, సునీత పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి బాసట

మేఘనకు ఫిక్స్‌డ్ డిపాజిట్ పత్రాలు అందిస్తున్న నర్సింగ్ ప్రభాకర్ స్నేహితులు

నల్లగొండ రూరల్, మార్చి 7 : 2004–2006 సంవత్సరంలో నల్లగొండలోని డైట్ కాలేజీలో తమతోపాటు టీచర్ ట్రైనింగ్ కోర్స్ చేసిన మిత్రుడు నర్సింగ్ ప్రభాకర్ ఇటీవల అనారో గ్యంతో మృతి చెందారు. ఆయన కుటుంబ సభ్యులకు బాసటగా అప్పటి డైట్ కళాశాల మిత్రులు రూ.1,26,611 సేక రించారు. వాటిని శుక్రవారం శివాజీనగర్‌లోని ఎస్‌బీఐలో నర్సింగ్ ప్రభా కర్ కూతురు నర్సింగ్ మేఘన పేరు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. దానికి సంబంధించిన డాక్యుమెంట్స్‌ను నర్సింగ్ మేఘనకు అందిం చారు. డైట్ మిత్రులు సురిగి సైదులు, శ్రీని వాస్ నాయుడు, వజ్జ వెంకన్న, అర్వ అశోక్, రవి తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

మిర్యాలగూడలో నిరసన తెలుపుతున్న ఎస్‌బీఐ ఉద్యోగులు

మిర్యాలగూడ టౌన్, మార్చి7: బ్యాంకు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంకు యూనియన్ ఆధ్వ ర్యంలో శుక్రవారం పట్ట ణంలోని రాజీవ్‌చౌక్ వద్ద అన్ని ప్రభుత్వరంగ బ్యాంకుల ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా యూనియన్ సభ్యులు మాట్లాడుతూ వారంలో పనిదినాలను 5రోజులకు కుదించాలని, ప్రతి సంవత్సరం అన్ని క్యాడర్‌లలో నియామకాలు చేపట్టాలని కోరారు. బ్యాంకులలో అవుట్‌సోర్సింగ్ విధానాన్ని తీసివేయాలన్నారు. కార్యక్రమంలో పట్టణంలోని అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకుల ఉద్యోగులు పాల్గొన్నారు.

కాల్వ ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వినతి

కట్టంగూర్, మార్చి 7 : ఆసిఫ్‌నెహర్ కాల్వను ధ్వంసం చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని పామనుగుండ్ల గ్రామా నికి చెందిన రైతులు శుక్రవారం డిప్యూటీ తాసీల్దార్ సుకన్యకు వినతిపత్రం అందజే శారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కొరివి యాదగిరి మాట్లాడుతూ నార్కట్‌పల్లి మండలం ఏపీ లింగోటం చెరువు నుంచి ఆసి ఫ్‌నెహర్ కాల్వ ద్వారా వరద పామనుగుండ్ల గ్రామ చెరువులో చేరుతుందని తెలిపారు. ఇటీవల కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు భూములను కొనుగోలు చేసి కాల్వను ధ్వంసం చేయ డంతో చెరువులోకి నీరు రాక సుమారు 80 ఎకరాలు సాగులోకి రాకుండా పోయిందని తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో ధర్మారెడ్డి, యల్లయ్య, మందడి సత్తిరెడ్డి ఉన్నారు.

గుండెపోటుతో మార్కెట్ డైరెక్టర్ యాకూబ్ అలీ మృతి

నిడమనూరు, మార్చి 7 : మండలంలోని గుంటి పల్లి గ్రామానికి చెందిన నిడమనూరు వ్యవ సాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ యాకూబ్ అలీ గురువారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు అంకతి వెంకటరమణ, మాజీ జడ్పీటీసీ రామేశ్వరి, మాజీ సర్పంచ్ విజయ్‌కుమార్ యాకూబ్ అలీ మృతదేహా నికి పూలమాలవేసి నివాళుర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

పరామర్శ

పెద్దవూర, మార్చి 7: మండలంలోని వెల్మ గూడెం గ్రామానికి చెందిన ఎమార్పీఎస్ రాష్ట్ర నాయకుడు ఆడెపు నాగార్జున తల్లి ఆడెపు లక్ష్మమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందారు. బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి శుక్రవారం ఇంటికి చేరుకొని కుటుంబసభ్యులను పరా మర్శించారు. ఆయన వెంట దిలీప్‌రెడ్డి, రాంరెడ్డి, ఎల్లారెడ్డి, ముస్తఫా, నాగార్జునరెడ్డి, శివారెడ్డి, భాస్కర్‌రెడ్డి, నితిన్, అఖిల్, సజ్జన్, రమేశ్‌చారి, మల్లిఖార్జున్‌చారి ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే



విద్యార్థులకు పట్టాలు అందజేస్తున్న హెచ్ఎం లచ్చిరాం

మర్రిగూడ, మార్చి 7 : మండలంలోని దా మెరభీమనపల్లి ప్రాథమిక పాఠశా లలో శుక్రవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహిం చారు. 5వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు హెచ్ఎం లచ్చిరాం గ్రాడ్యుయేట్ పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా లచ్చిరాం మాట్లా డుతూ ప్రాథమిక విద్యను పూర్తి చేసుకున్న సందర్భంగా విద్యార్థులను పట్టాలతో సత్కరించి నట్లు తెలిపారు. వారికి ఇదొక మధురమైన జ్ఞాపకంగా నిలిచిపోతుందన్నారు. ఉపాధ్యాయులు వై.మంజులత, కొండా శ్రీనివాస్, మీనాకుమారి, అమీనా పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

వైద్య శిబిరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

- ఎమ్మెల్సీ కోటిరెడ్డి

తిరుమలగిరి(సాగర్), మార్చి 7: పేద ప్రజలు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకో వాలని ఎమ్మెల్సీ ఎంసీ.కోటిరెడ్డి అన్నారు. మండలంలోని బోయగూడెంలో శుక్రవారం మేము సైతం మీ కోసం ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన శివకుమార్‌యాదవ్ ఆధ్వ ర్యంలో మలక్‌పేట యశోద ఆసుపత్రి, శ్రీలక్ష్మి డెంటల్ ఆసుపత్రి, లయన్స్ ఐ ఆసు పత్రి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించగా ఆయన పాల్గొని ప్రారంభిం చారు. వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన ఫౌండే షన్ చైర్మన్ శికుమార్‌యాదవ్‌ను ఆయన అభి నందించారు. అదేవిధంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని అంగన్‌వాడి టీచర్లు, ఆశ వర్కర్లను ఆయన శాలువాలతో సన్మానించారు. మాజీ ఎంపీపీ అల్లి పెద్దిరాజుయాదవ్, ధనలక్ష్మి, కృష్ణప్ర సాద్, కూన్‌రెడ్డి లింగారెడ్డి, సాయిరాంరెడ్డి, మాలె సత్యంరెడ్డి, చల్లా కోటేశ్‌యాదవ్, బంగారియాదవ్, వంగూరి శ్రీనివాస్, జలం ధర్‌రెడ్డి, రవీంద్రచారి పాల్గొన్నారు.

రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే బాలూనాయక్

కొండమల్లేపల్లిలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

కొండమల్లేపల్లి, మార్చి 7 : రైతులు తాము పండించిన కందులు, వేరుశ నగ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధరను పొందాలని ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. మండల కేంద్రంలోని వ్యవ సాయ మార్కెట్ అవరణలో శుక్ర వారం నాఫెడ్, మార్క్‌ఫెడ్, డీసీఎం ఎస్ లిమిటెడ్ నల్లగొండ ఆధ్వర్యంలో రైతు సేవా సహకార సంఘం ఏర్పాటు చేసిన కందులు, వేరుశనగ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమునామాధవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్‌రెడ్డి, సీఈఓ పల్లా తిరుపతిరెడ్డి, ఎంపీ సిరాజ్‌ఖాన్, అల్లంపల్లి నర్సంహ, కాసర్ల వెంకటేశ్వర్లు, ఉట్కూరి వేమన్‌రెడ్డి, మేకల శ్రీనివాస్ యాదవ్, కుంభం శ్రీనివాస్‌గౌడ్, నాగార్జున జిల్లా కో ఆపరేటివ్ మేనేజర్ నాగిళ్ల మురళి, మార్కెటింగ్ ఇన్‌చార్జి జెట్టి శివ, శ్రీశైలం, సురేశ్, మార్కెట్ కార్యదర్శి కిరణ్, లాలునా యక్, పెద్దిశెట్టి సుధాకర్, సురేశ్ పాల్గొన్నారు.

తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, మార్చి 7: వేస విలో ప్రజలకు తాగునీటి ఇబ్బం దులు లేకుండా చర్యలు తీసుకో వాని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ మీటింగ్ హాల్‌లో అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పెద్దదేవులపల్లి ఫిల్టర్ బెడ్‌లో మరమ్మతులు ఉంటే చేసుకోవాలని, నడి వేస విలో రిపేర్లు వద్దని అన్నారు. పట్టణంలో నిర్మాణంలో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని, పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలని సూచిం చారు. వీధి దీపాలు లేని చోట వేయాలని, ఆస్తి పన్ను, నల్లా పన్నుల వసూలు ముమ్మరం చేయాలని సబ్ కలెక్టర్ నారాయ ణ్‌అమిత్ అన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ యూసుఫ్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వెంకన్న ఉన్నారు.

గతేడాది ఎస్ఎస్‌సీ స్పాట్ వాల్యుయేషన్ రెమ్యూనరేషన్ ఇవ్వాలి

వినతి పత్రం అందజేస్తున్న టీఆర్‌టీయూఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు

రామగిరి, మార్చి 7 : గతేడాది నిర్వహించిన పదో తరగతి మూల్యాంకనం(స్పాట్ వాల్యూ యేషన్) రెమ్యూనరేషన్ రాష్ట్ర వ్యాప్తంగా ఆ విధుల్లో పాల్గొన్న టీచర్లకు ఇప్పటి వరకు ప్రభుత్వం, విద్యాశాఖ చెల్లించ లేదని, వాటిని ఇవ్వాలని టీఆర్ టీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నిమ్మనగోటి జనార్దన్, తరాల పరమేశ్‌యాదవ్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం వారు డీఈఓ కార్యాలయ జిల్లా పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ యూసుఫ్ షరీఫ్‌కు వినతి పత్రం అందజేశారు. గత సంవత్సరం రెమ్యూనరేషన్ ఇంకా చెల్లించకపోవ డంతో ఉపాధ్యాయులంతా ఆవేదనలో ఉన్నారని తెలిపారు. తక్షణమే విడదలు చేయాలని, లేని పక్షంలో త్వరలో జరుగబోయే స్పాట్ వాల్యుయేషన్‌ను బహిష్కరిస్తామని చెప్పారు. వినతి పత్రం అందజేసిన వారిలో బి.కృష్ణ, రాములు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ అసమర్థ పాలనలో రైతులకు కష్టాలు

- రైతు బంధు సమితి మండల మాజీ కన్వీనర్ యానాల అశోక్ రెడ్డి

నార్కట్‌పల్లి, మార్చి 7 : రాష్ట్రంలో కాంగ్రెస్ అసమర్థ పాలనతో రైతులు అష్టకష్టాలు పడు తున్నారని రైతు బంధు సమితి మండల మాజీ కన్వీనర్ యానాల అశోక్ రెడ్డి శుక్ర వారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీఆర్ ఎస్ పాలనలో మండుటెండల్లో కూడా సాగు నీరు అందించి పంటలు కాపాడారని తెలి పారు. కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీరు ఇవ్వ కుండా రైతుల ఉసురు తీసుకుంటున్నదని మండిపడ్డారు. ఇప్పుడు ప్రతి అరగం టకు కరెంట్ పోతుం దని, లో ఓల్టేజీ సమ స్యతో మోటర్లు, ట్రాన్స్ ఫార్మర్లు కాలిపోతున్నా యని తెలిపారు. ఇప్ప టికైనా సర్కారు స్పందించి పంట పొలాలకు నీరు అందించక పోతే ప్రజా క్షేత్రంలో తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు.

ట్రాన్స్‌ఫార్మర్ కోసం లంచం డిమాండ్ చేస్తున్నారని ఫిర్యాదు

నల్లగొండ సిటీ, మార్చి 7 : ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు డబ్బులు డిమాండ్ చేస్తున్నారని పెద్దవూర మండలం చలకుర్తి గ్రామానికి చెందిన మ్యాల రాజవర్ధన్‌రెడ్డి శుక్రవారం ఎస్ఈ వెంకటేశ్వర్లుకు ఫిర్యాదు అందజే శారు. ఈ సందర్భంగా రాజవర్ధన్‌రెడ్డి మాట్లా డుతూ పొలం వద్ద మోటర్లు పెట్టేందుకు గత సంవత్సరం జనవరిలో 3 డీడీలు తీయగా అప్పటి నుంచి తిరుగుతునాన ట్రాన్స్‌ఫార్మర్ ఇవ్వడం లేదని తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు దిమ్మె కూడా తనతోనే కట్టించా రని పేర్కొన్నారు. తనను ఇబ్బందులకు గురిచే స్తున్న అధికారులపై చర్యలు తీసుకుని తమకు ట్రాన్స్‌ఫారం ఏర్పాటు చేయాలని కోరారు.

హోలీ పండుగకు గిరిజనుల సన్నద్ధం

త్రిపురారం, మార్చి 7: ఈ నెల 14న నిర్వ హించుకునే హోలి పండుగకు గిరిజనులు సిద్ధ మవుతున్నారు. అందులో భాగంగా గురు వారం రాత్రి మండలంలోని లచ్యాతండాలో చుట్టుపక్కల 14తండాల పెద్ద కార్‌బారి ఇంటి ఆవరణలో సమావేశం నిర్వహించుకు న్నారు. 14న కుంకుడుచెట్టుతండా గ్రామం పంచాయతీ ఆవాస గ్రామమైన పెద్దతండా వద్ద హోలీ సంబురాలు నిర్వహించుకోవాలని పెద్దలు తీర్మానించుకున్నట్లు తెలిపారు. ఈ వారం రోజులపాటు తండాల్లో బంధువులతో కలిసి నృత్యాలు, ప్రతి గ్రామాల్లో గ్రామ దేవ తల వద్ద పూజలు, 14న రాత్రి పెద్దతండా గ్రామం వద్ద కాముడు కాల్చే కార్యక్రమాలు ఉంటాయని కార్‌బారి పానుగోతు చీనానా యక్ తెలిపారు.

'మస్జిద్ కమిటీకి ఎన్నికలు నిర్వహించాలి'



మస్జీద్ వద్ద ముస్లిం మత పెద్దలు

మిర్యాలగూడ, మార్చి 7: పట్టణంలోని సరాయే మీరాలం మస్జిద్ కార్యవర్గం పదవీ కాలం నవంబర్ 16నే ముగిసిందని ముసల్లి యాస్ షేక్ అబ్దుల్లా, ఎంఏ నాహిద్, ఎంఏ సమీఖాద్రి, ఖాజా హమీదొద్దీన్, ఎండీ అస్లాం అన్నారు. శుక్రవారం వారు పట్ట ణంలో మాట్లాడుతూ మస్జిద్ కమిటీ ఎండీ మహమూద్ అలీ అధ్యక్షతన కార్యవర్గాన్ని 2021 నవంబర్ 16న రాష్ట్ర వక్ఫ్‌బోర్డు మూడేండ్ల కాలానికి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయగా 2024 నవంబర్ 16న ముగి సిందని, తిరిగి కమిటీ గడువు పొడిగించలే దని తెలిపారు. మస్జిద్ కమిటీ కేసును హైకోర్టు ఈ నెల 25కు వాయిదా వేయగా వారికే కోర్టు ఉత్తర్వులు అనుకూలంగా వచ్చా యని చెప్పుకుంటున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా మస్జిద్ కమిటీకి ప్రజాస్వామ్యబ ద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని చెప్పారు. కార్యక్రమంలో మోహిద్, ముజీబ్, ఆరిఫ్, ఆసిఫ్, హంజాఖాద్రి ఉన్నారు.